ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 07.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ లక్ష్య సాధన లో ఫార్మా రంగం ముఖ్య భూమిక పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైన వుందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.
2. కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపులను తప్పుపట్టే హక్కు బి.ఆర్.ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.
3. తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి త్వరలోనే గత వైభవం వస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.
4. తెలంగాణలో నెల రోజుల పాటు జరిగే ఆషాఢ మాసం బోనాల వేడుకలు ఈరోజు కోలాహాలంగా ప్రారంభమయ్యాయి.

**KISHAN REDDY:**

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఫార్మా రంగం ముఖ్యపాత్ర పోషించాలని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. హైదారాబాద్ లోని హైటెక్స్ లో ఈరోజు జరిగిన భారత ఔషధ రంగపు 73వ సదస్సులో కిషన్ రెడ్డి మాట్లాడుతూ... బల్క్ డ్రగ్స్ ఉత్పత్తికి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందని చెప్పారు. భారత ఎగుమతుల పట్టికలో ఔషధ ఉత్పత్తులు 5వ స్థానంలో నిలిచాయని మొత్తం ఎగుమతులలో 5 శాతం కన్నా ఎక్కువ విలువను కలిగి ఉన్నాయని చెప్పారు. ఫార్మా రంగానికి చెందిన పలు విభాగాల నుంచి 50 వేల మందికి పైగా ప్రతినిధులు హాజరైన సమావేశంలో పాల్గొనడం తనకు సంతోషాన్నిచిందని, హైదరాబాద్ ను ఫార్మా హబ్ లా

నిలిపినందుకు ఫార్మా రంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఔషధ ఉత్పత్తి సంస్థలు అంతర్జాతీయ నాణ్యతను అందుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సాంకేతికతను మెరుగుపరుచుకునే పథకాన్ని అందిస్తోందని చెప్పారు. ఫార్మా యూనివర్శిటిని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని అభ్యర్థించనున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

SDP

**బండి సంజయ్**

ఇతర పార్టీల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు బిజెపిలోకి రావాలంటే తప్పనిసరిగా ఆ పార్టీలకు, పదవులకు రాజీనామా చేయవలసిందేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ... ఈడి కేసులు ఉన్నవారు, సిబిఐ విచారణ ఎదుర్కొంటున్నవారికి బిజెపి లోకి అనుమతి ఉండదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సఖ్యతతో వ్యవహరిస్తున్నందున విభజన సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉందని సంజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్ హసన్ పర్తి రైల్వే లైన్ నిర్మాణంపై త్వరలో నిర్ణయం జరుగుతుందని చెప్పారు.

పిటిసి, కరీంనగర్

**JUPALLI:**

కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయింపులను తప్పుపట్టే హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గతంలో పూర్తి మెజారిటి ఉన్నప్పటికి చంద్రశేఖరరావు ఇతర పార్టీ ఎమ్మెల్యేలను తన పార్టీలోకి తీసుకున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్థిరమైన ప్రభుత్వం కోసం పార్టీ మారుతున్నారని అన్నారు. ఈరోజు హైదరాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి విమర్శించే అర్హత లేదని అన్నారు.

SDP

**CHANDRABABU:**

తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి త్వరలోనే గత వైభవం వస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఈరోజు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల కోసమే పుట్టిందని, తెలంగాణలో అతి త్వరలో పార్టీని పునర్ నిర్మిస్తామని చెప్పారు. యువతను, విద్యా వేత్తలను ప్రోత్సహిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. తెలుగు ప్రజల అవసరాలను తీర్చడంలో రెండు రాష్ట్రాల నాయకత్వం పార్టీతో బేధం లేకుండా కలిసికట్టుగా పని చేయాలని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో భావాన్ని వ్యక్తం చేశారు. రెండు దశాబ్దాల క్రితం హైదారాబాద్ లో జరిగిన అభివృద్ధి వలన తలసరి ఆదాయం స్థాయిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కన్నా మెరుగైన స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పెట్టబడులు పెట్టేందుకు పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సంసిద్ధతను తెలిపారని చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసే బాధ్యత తనదని పేర్కొన్నారు.

DESK

**RESULTS:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఫలితాలను , మెయిన్స్ పరీక్షల తేదీలను ఈరోజు విడుదల చేశారు. జున్ 19న 31 జిల్లాల్లో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలో మెయిన్స్ కు 31 వేల 382 మంది అభ్యర్థులు అర్హత సా ధించారు. ప్రతి జోన్ లోను ఉన్న ఉద్యోగాల కంటే 50 రెట్ల అభ్యర్థులను మెయిన్స్ కు అనుమతించినట్లు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెల్లడించింది. తుది ఫలితాలు వెలువరించిన తర్వాత కటాఫ్ మార్కులు, సాధించిన మార్కులను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని కమిషన్ తెలిపింది. మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు మూడు గంటల పాటు జరుగుతా యి. ప్రతి పేపర్ లోను 150 మార్కులు గరిష్ట మార్కులుగా నిర్ణయించారు.

PN

**NEET:**

నీట్ యూజీ పరీక్షను తిరిగి నిర్వహించాలన్న అభ్యర్థనతో పాటు తొలి విడత పరీక్షలో జరిగిన అవకతవకలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు రేపు విచారణ చేపడుతుంది. ఇందుకు సంబంధించి దాఖలైన 26 పిటిషన్ల వాదనలను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డిపై చంద్రచూడ్, జస్టిస్ జెబి పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా లతో కూడిన ధర్మాసనం విచారిస్తుంది. నీట్ లో జరిగిన అవకతవకల గురించి ప్రత్యేకమైన విచారణ చేపట్టాలని కోరుతూ విద్యార్థులు పిటిషన్లను దాఖలు చేశారు.

NSD

**MINORITY:**

విదేశాలలో మైనారిటి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకరించే ముఖ్యమంత్రి ఓవర్ సీస్ స్కాలర్ షిప్ పథకం కింద మైనారిటి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

DESK

**SEIZE:**

డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి 4 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు 3 కోట్ల రూపాయల వరకు ఉంటుందని, దర్యాప్తు కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

DESK

**BONALU:**

తెలంగాణలో నెల రోజుల పాటు జరిగే ఆషాఢ మాసం బోనాల వేడుకలు ఈరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. ప్రభుత్వం తరుపున దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈరోజు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి తొలి పూజలో పాల్గొన్నారు . తర్వాత లంగర్ హౌజ్ నుంచి గోల్కొండ కోటకు అమ్మవారి ఘటాలను ఊరేగింపు జరిపారు. తర్వాత భక్తులు తమ బోనాలను

సమర్పించుకున్నారు. గోల్కొండ కోట పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలను విధించారు. 21, 22వ తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ , 28, 29 తేదీల్లో లాల్ దర్వాజా సింహ వాహిణి బోనాలు జరగనున్నాయి. బోనాల నిర్వహణ కోసం దశాబ్ది బోనాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్ల రూపాయ లను కేటాయించింది. మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోనాల శుభాకాంక్షలను తెలియజేశారు.

DESK

**CM YATRA:**

హైదరాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో 45వ శ్రీ జగన్నాథ రథ యాత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తుందని, అన్ని మతాల వారికి స్వేచ్ఛను సమాన అవకాశాలను కల్పిస్తుందని చెప్పారు. మానవ సేవే అత్యున్నతమైనదన్న భావాన్ని వ్యాప్తి చేసేందుకు తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని రేవంత్ రెడ్డి చెప్పారు. రథయాత్ర ఎన్టీఆర్ స్టేడియం నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానం వరకు కొనసాగింది.

SDP

**DEPUTY CM:**

రైతులకు అన్యాయం జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటుందని, ఏ ఒక్క రైతు నిరుత్సాహపడకూడదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా, చింతకాని మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ప్రభాకర్ కుటుంబాన్ని భట్టి విక్రమార్క పరామర్శించారు.

PTC

**HEALTH MINISTER:**

సాధారణ ప్రజానీకానికి కార్పోరేట్ స్థాయి వైద్య సైవలు ఉచితంగా అందించడానికి తమ ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర

రాజనరసింహ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి పనులను మంత్రి పరిశీలించారు.

STRINGER

**SEETAKKA:**

వన మహోత్సవంలో భాగంగా ఈరోజు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లా , జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మొక్కలు నాటారు.

PTC

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 7th JULY, 2024**

**JNR: MGL**

**PAGE NO: 01**

**JUPALLI**: Minister Jupally Krishna Rao said that the BRS leaders do not have the moral right to speak out about defections. Speaking to reporters in Hyderabad today, he questioned KCR for inducting other party MLAs into his party despite having an absolute majority in the past. Jupally said that the BRS MLAs are leaving the party because they have made a mockery of the people's verdict..The BRS MLAs are joining the Congress party for the sake of a stable government and former minister Niranjan Reddy did not have the stature to criticize them, Jupally said. (SDP)---8

**DEPUTY CM**: Deputy Chief Minister Bhatti Vikramarka said that no injustice will be done to any farmer in the Congress government and no one should be disheartened. Bhatti Vikramarka visited the family of Prabhakar, a farmer who committed suicide recently at Prodduturu village in Chintakani mandal of Khammam district. He directed the concerned police officials to conduct an impartial inquiry into the persons who abetted the suicide of the farmer and created the circumstances that led to it and take legal action against those responsible. He also assured that necessary assistance would be arranged for the children of the deceased to study. Later, he laid the foundation stone for several development projects in Mudigonda mandal. (PTC)—10

**SINGARENI**: After approval for handing over 643 hectares of forest land by the Odisha government, decks have been cleared for Singareni Collieries Company Limited (SCCL) to start mining coal in the Naini coal mine in Odisha. The Odisha government approved handing over 643 hectares of forest land to the coal